క్లుప్తంగా

ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందించిన విప్



కామారెడ్డి అర్బన్‌: ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్‌ డే పెరేడ్‌లో పాల్గొన్న స్థానిక ఆర్ట్స్‌ అండ్‌ సైన్స్‌ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు ఆర్‌.చందు, ఎం.అరుణలను గురువారం ప్రభుత్వ విప్‌ గంప గోవర్ధన్‌ అభినందించారు. విద్యార్థులు తమ కళాశాలతో పాటు తల్లిదండ్రులకు, సొంత ఊరికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ కిష్టయ్య, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్‌ రామస్వామి, అధ్యాపకులు రామకృష్ణ, కనకరాజు, రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ పంపిణీ



ఎల్లారెడ్డి: పట్టణంలోని జిల్లా పరిషత్‌ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థినులకు ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ మీర్జా రియాజ్‌ ఉల్‌ హసన్‌ ఎఫెండి గురువారం ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ప్రతిఏటా ఎంఐఎం తరఫున విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం



బీబీపేట: మండల కేంద్రంలోని టీఎస్‌ఎస్‌ఆర్‌ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయుల స్థానంలో ఉండి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

సోలార్‌ ప్లాంట్‌ పరిశీలన



నిజాంసాగర్‌: లింగంపేట మండలం మోతె గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్‌ ప్లాంట్‌ను గురువారం నిజాసాగర్‌ మండలం ఐకేపీ అధికారులు, గ్రామ సంఘాల అధ్యక్షురాలు, వీవోఏ, సీసీలు పరిశీలించారు. పలు గ్రామాల్లో సోలార్‌ ప్లాంట్‌ల ఏర్పాటుకు మహిళలు ముందుకు రావడంతో అవగాహన కోసం వారు ప్లాంటును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాంనారాయణగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



బీబీపేట: పద్మశాలీలు అందరు ఐక్యంగా ఉంటే రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిగాద లక్ష్మీనర్సింలు సూచించారు. గురువారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదిగి చట్ట సభ ల్లో ప్రాతినిధ్యం వహించినప్పుడే ప్రభు త్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు తుమ్మ మచ్చేందర్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, సహాయ కార్యదర్శి విఠల్‌, బత్తిని జనార్దన్‌, నరేందర్‌, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌ సిబ్బందికి ఆటల పోటీలు



ఎల్లారెడ్డిరూరల్‌: మున్సిపల్‌ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా సిబ్బందికి గురువారం ఆటల పోటీలను నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కబడ్డీ, ఖో–ఖో, మ్యూజికల్‌ చైర్‌ పోటీలను నిర్వహించి గెలుపొందిన మహిళలకు మున్సిపల్‌ కమిషనర్‌ జగ్జీవన్‌, మేనేజర్‌ వాసంతి బహుమతులను అందజేశారు.

విస్తరణకు మోక్షం ఎప్పుడో?

- అంతర్రాష్ట్రాల రాకపోకలకు బీర్కూర్‌ దగ్గరి దారి
- ఇరుకైన రోడ్డుతో నిత్యం ప్రమాదాలు
- నిధులు మంజూరైనా కదలని పనులు

నస్రుల్లాబాద్‌(బీర్కూర్‌): మండల కేంద్రమైన బీర్కూర్‌ నుంచి అంతర్రాష్ట్రాలకు వెళ్లేందుకు దగ్గర కావడంతో రహదారి ద్వారా నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. ఇరుకైన రోడ్డు కారణంగా నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రోడ్డు వెడల్పు కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం ముందుకు కదలడం లేదు. మంజీర నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేసిన తర్వాత వాహనాల రద్దీ మరింత పెరిగింది. మూడు రోజుల కిందట మండల కేంద్రానికి చెందిన రోషన్‌ వాకింగ్‌ చేస్తుండగా లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే.



విస్తరణకు నోచుకోని బీర్కూర్‌ రోడ్డు

బీర్కూర్‌ ప్రధాన కూడలి అయిన కామప్ప చౌరస్తాలో వాహనాల రద్దీతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇరుకైన రోడ్ల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునే అవకాశం లేక ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురౌతున్నారు. మంజీర వారిధి నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, మద్నూర్‌, బిచ్కుంద, డెగ్లూర్‌, జుక్కల్‌ నుంచి పోతంగల్‌, కోటగిరి, రుద్రూర్‌, బోధన్‌, నిజామాబాద్‌, బాన్సువాడ, నస్రుల్లాబాద్‌, వర్ని మండలాలకు ఈ రహదారి నుంచే వెళ్తుండటంతో తీవ్ర రద్దు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా వాహనాలు వెళ్తున్నాయి. బీర్కూర్‌ మండల కేంద్రం నుంచి 1.50 కి.మీ పొడవున నాలుగు లేన్ల రోడ్డు వేసేందుకు రూ.10 కోట్లు మంజూరయ్యాయని అధికారులు చెబుతున్నారు.

రోడ్డును విస్తరించాలి



రోడ్డు ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. దీనితో యువకులు నిత్యం ప్రమాదంకు గురి అవుతున్నాయి. నిధులు మంజూరి అయ్యాయని అధికారులు చెబుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి. –రవీందర్‌ గౌడ్‌, బైరాపూర్‌

మట్టితో సరిపెట్టారు..



మట్టి వేసి వదిలేసిన గుడితండా రోడ్డు

- పలు తండాలకు నిలిచిన బీటీ రోడ్డు పనులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

రాజంపేట: మండలంలోని కొండాపూర్‌ గ్రామం నుంచి గుడితండా వరకు బీటీ రోడ్డు వేయాలనే ఉద్దేశంతో మూడేళ్ల కిందట కంకర వేసి తారు వేయడం మరచిపోయారు. దీంతో రహదారిపై కంకర తేలి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డిపల్లి నుంచి శేర్‌ శంకర్‌తండాకు వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. రాజంపేట, లింగంపేటలోని పలు తండాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నాయి. బిల్లులు సకాలంలో మంజూరు చేయడం లేదనే కారణంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారనే ఆరోపణలు ఉన్నాయి.

తారు రోడ్డు ఎప్పుడు వేస్తారో?



గుడితండాకు బీటీ రోడ్డు వేస్తామని రెండేళ్ల కిందట కంకర వేశారు. ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదు. పాలకులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలి.

– గుగ్లోత్‌ చందర్‌, గుడితండా

ప్రభుత్వం శ్రద్ధ చూపాలి



తండాలకు బీటీ రోడ్డు పనులు చేపట్టే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి.ప్రభుత్వాలు మా రినా తండా ప్రజల బతుకు మాత్రం మారడం లేదు.

–రమావత్‌ రాజు, గుడితండా

ఆత్మస్థైర్యం కోల్పోవద్దు



న్యాయమూర్తి హారికను సన్మానిస్తున్న లాయర్లు



పోసానిపేట పంచాయతీలో..



ఎల్లారెడ్డి: చిన్న చిన్న విషయాలకు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని స్థానిక మున్సిఫ్‌ కోర్టు న్యాయమూర్తి హారిక విద్యార్థినులకు సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎల్లారెడ్డి మోడల్‌ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేంత వరకు కష్టపడాలన్నారు. అనంతరం అధ్యాపకులు న్యాయమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్‌ ప్రవీణ్‌కుమార్‌, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల సన్మానం..

మున్సిఫ్‌ కోర్టు న్యాయమూర్తి హారికను బార్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు సన్మానించారు. కార్యక్రమంలో ఏజీపీ గోపాల్‌రావు,బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు శ్రీకాంత్‌, న్యాయవాదులు పండరి, సాయిప్రకాష్‌, సతీష్‌, శ్రీనివాస్‌,సాయిబాబా తదితరులు ఉన్నారు.

ఏఎన్‌ఎంకు పాలకవర్గం సన్మానం

రామారెడ్డి: మహిళలతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని పోసానిపేట సర్పంచ్‌ గీరెడ్డి మహేందర్‌ రెడ్డి అన్నారు. ఏఎన్‌ఎం భువనేశ్వరి సేవలకు గుర్తింపుగా జిల్లాస్థాయి అవార్డు దక్కించుకున్న ఆమెను పంచాయతీ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ సుతారి నరేష్‌, పంచాయతీ కార్యదర్శి సంగీత, సభ్యులు సుమలత, వడ్డే నర్సయ్య, బాపురెడ్డి, పోతుల రాజేందర్‌రెడ్డి, కంకర్‌ రాజేందర్‌, తంకరి రాజేందర్‌ పాల్గొన్నారు.



తాడ్వాయిలో ఎంపీడీవో రాజ్‌వీర్‌ ఆధ్వర్యంలో..

తాడ్వాయి: మండల పరిషత్‌ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులను ఎంపీడీవో రాజ్‌వీర్‌ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.

సదాశివనగర్‌: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులను సన్మానించారు. న్యాయవాది లతారెడ్డి, సర్పంచ్‌ పైడి జానకి, ఉప సర్పంచ్‌ లక్ష్మీపతి, ఎంపీటీసీలు సంకరి లక్ష్మి, ఎడ్ల రేణుకా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు ఎమ్మెల్యే సన్మానం

పెద్దకొడప్‌గల్‌: మండల పరిషత్‌ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను ఎమ్మెల్యే హన్మంత్‌ సింధే గురువారం సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణి, ఎంపీపీ ప్రతాప్‌ రెడ్డి, సొసైటీ చైర్మన్‌ హన్మంత్‌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అడ్లూర్‌ఎల్లారెడ్డిలో..



పెద్దకొడప్‌గల్‌లో మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

మిషన్‌ భగీరథ నీళ్లు తాగండి



పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే హన్మంత్‌ సింధే

పెద్దకొడప్‌గల్‌: ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ప్రజల కోసం మిషన్‌ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న నీటిని తాగాలని ఎమ్మెల్యే హన్మంత్‌ సింధే సూచించారు. స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో ఎంత విస్తీర్ణంలో ఏ పంటలు సాగు చేశారో వివరాలు చెప్పాలని వ్యవసాయ అధికారి నదీమ్‌ను కోరగా ఆయన ఫోన్లో చూసి చెబుతుండటంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంఆర్‌ఎఫ్‌, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ దశరథ్‌, ఎంపీడీవో రాణి, ఎంపీవో సూర్యకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరులో మాట్లాడుతున్న ఎంపీపీ గాలిరెడ్డి

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

భిక్కనూరు: పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్‌ చేశారు. ఎంపీపీ గాలిరెడ్డి అధ్యక్షత గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పాపూర్‌, రామేశ్వర్‌పల్లి గ్రామాలను భిక్కనూరు పీహెచ్‌సీ పరిధిలో చేర్చాలని తీర్మానించారు. వందశాతం పన్నులు వసూలైతే కార్మికులకు వేతనాలు చెల్లించే వేసులుబాటు ఉందని ఎంపీవో ప్రవీణ్‌కుమార్‌ సభ్యులకు సూచించారు. విద్యుత్‌ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ పద్మ నాగభూషణంగౌడ్‌, ఆత్మకమిటీ చైర్మన్‌ నర్సింహారెడ్డి, వైస్‌ ఎంపీపీ గుడిసె యాదగిరి, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ భగవంతరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్‌ లింగాల క్రిష్ణగౌడ్‌, ఎంపీడీవో అనంత్‌రావు, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ భగవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు

నిజాంసాగర్‌: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని ఉమ్మడి జిల్లా పరిషత్‌ మాజీ చైర్మన్‌ దఫేదార్‌ రాజు అన్నారు. గురువారం మండలంలోని మహమ్మద్‌నగర్‌ గ్రామంలో పలువురి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గున్కుల్‌ సొసైటీ చైర్మన్‌ వాజిద్‌ అలీ, హసన్‌పల్లి సర్పంచ్‌ సంఘ మేశ్వర్‌గౌడ్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు రాంచెందర్‌,అబ్బల్‌, మాలీస్‌రాజు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ కమిటి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు వాసరి రమేష్‌, వైస్‌ ఎంపీపీ లక్ష్మారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్‌ యాదగిరి, నాయకులు అన్నారం వేంకటరాంరెడ్డి, జోన్న ప్రతాప్‌రెడ్డి, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్‌ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న మాజీ జెడ్పీ చైర్మన్‌

సామూహిక శ్రీమంతాలు



నస్రుల్లాబాద్‌: మండలంలోని సంగం, హాజీపూర్‌, అంకోల్‌ తండాలకు చెందిన పలువురి గర్భిణులకు నెహ్రూ యువ కేంద్ర, సేవా సంఘ్‌ ఫ్రెండ్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో గురువారం సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాలంటీర్‌ సునీల్‌ రాథోడ్‌, ఏఎన్‌ఎం శ్రావణి, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ



సదాశివనగర్‌:మండలంలోని మర్కల్‌ వద్దనున్న సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు మ్యాథమేటిక్స్‌ విభాగంలో ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్‌ రాధిక తెలిపారు. తెయూ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వర్క్‌ షాప్‌లో కళాశాలకు చెందిన మేఘన ప్రథమ, రక్షిత తృతీయ స్థానం సాధించి వీసీ రవీంద్రగుప్తా నుంచి నగదు బహుమతి అందుకున్నట్లువెల్లడించారు.

తెయూ వీసీని బర్తరఫ్‌ చేయాలి



కామారెడ్డి టౌన్‌: తెలంగాణ యూనివర్సిటీ వైస్‌ చాన్స్‌లర్‌ని బర్తరఫ్‌ చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు డిమాండ్‌ చేశారు. వారు రాష్ట్ర పబ్లిక్‌ సర్వీస్‌ కమీషన్‌ సభ్యురాలు సుమిత్రానంద్‌కు వినతిపత్రం అందజేశారు. సుమిత్రానందన్‌ను రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్‌, నాయకులు శ్రీరామ్‌, వంశీ, రవి తదితరులు ఉన్నారు.

కంటి వెలుగుతో కళ్లకు పరిరక్షణ

భిక్కనూరు: కంటి వెలుగుతో కళ్లకు పరిరక్షణ లభిస్తుందని డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్‌ అన్నారు. గురువారం ఆయన భిక్కనూరు మండలంలోని బస్వాపూర్‌ గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా ముందుగానే ఇబ్బందులను గుర్తించవచ్చన్నారు. ఆయన వెంట డాక్టర్‌ యెమిమా, ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ తదితరులు ఉన్నారు.

పిట్లం: నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే సీఎం కేసీఆర్‌ కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మండలంలోని బుర్నపూర్‌ సర్పంచ్‌ ప్రవీనరెడ్డి పేర్కొన్నారు. పిట్లంలోని ఆర్య సమాజ్‌లో గురువారం పంచాయతీ కార్యదర్శి యాదగిరి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.



బస్వాపూర్‌లో డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్‌

ఆధ్యాత్మికం

త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు



నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్‌లో ఉన్న త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయనున్నట్లు దేవదాయశాఖ డీఈఈ ఓం ప్రసాద్‌ తెలిపారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే సురేందర్‌ ఆదేశాల మేరకు గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించారు.ఆయన వెంట జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్‌ దత్తు, నాయకులు సంజీవులు, సంగయ్య, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

గుడితండాలో హోమం



రాజంపేట: మండలంలోని గుండాతండా పంచాయతీ పరిధిలో సేవాలాల్‌, ఆంజనేయ, దుర్గామాతా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా గురువారం హోమం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ దేవిదాస్‌, ఉప సర్పంచ్‌ దేవీసింగ్‌ తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిరంలో పూజలు



కామారెడ్డి రూరల్‌: ఉగ్రవాయి గ్రామంలో ఉన్న శిరిడీ సాయి ప్రేమ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు విజయ్‌కుమార్‌, సర్పంచ్‌ జూకంటి సుమిత జనార్దన్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు డాక్టర్‌ శ్రీనివాస్‌, మల్లయ్య సార్‌, పొన్నాల నర్సింలు, జగదీశ్వర్‌, వీరప్ప, భక్తులు పాల్గొన్నారు.

హనుమాన్‌ స్వాముల శోభాయాత్ర

బాన్సువాడ రూరల్‌: మండలంలోని కొల్లూర్‌ గ్రామంలో హనుమాన్‌ దీక్షాపరులు శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక రామాలయం నుంచి హనుమాన్‌ మందిరం వరకు యాత్ర కొనసాగించారు. కార్యక్రమంలో గురుస్వాములు పల్లికొండ సాయికుమార్‌, అంబీల్‌పురి రాజు పాల్గొన్నారు.

వనదుర్గాదేవి ఉత్సవాలు

రాజంపేట: మండలంలోని ఆర్గొండలో ముదిరాజ్‌ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గాదేవి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి, గౌరీ పూజలతో పాటు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు జంగిటి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

హైమాస్ట్‌ లైట్లు ప్రారంభం

నిజాంసాగర్‌: మండలంలోని ముగ్దుంపూర్‌ గ్రామంలో సర్పంచ్‌ బీమన్‌పల్లి లక్ష్మీనారాయణ గురువారం హైమాస్ట్‌ లైట్లను ప్రారంభించారు. బీఆర్‌ఎస్‌ నాయకులు విఠల్‌గౌడ్‌, బషీర్‌, సిద్దాగౌడ్‌, శీలం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు టిఫిన్‌ బాక్స్‌ల పంపిణీ

బాన్సువాడ టౌన్‌: మండలంలోని రాజరాందుబ్బా అంగన్‌వాడి కేంద్రంలోని విద్యార్థులకు మాదిగ సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షురాలు డప్పు మేరీ కుమారి ఆధ్వర్యంలో టిఫిన్‌ బాక్సులు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు.

పాఠశాలకు డెస్క్‌ల వితరణ

సదాశివనగర్‌: మండలంలోని భూంపల్లి ప్రాథమిక పాఠశాలకు బాలవికాస్‌ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డెస్కులు, బెంచీలు, టేబుళ్లు, కుర్చీలు పంపిణీ చేశారు. ఎంపీపీ అనసూయ, ఎంఈవో యోసెఫ్‌ పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

కామారెడ్డి అర్బన్‌: బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం చేశారు. బీసీ ఉద్యమంలో పాలు పంచుకుంటున్న ఎం.లక్ష్మి, సుమప్రియ, పిప్పిరి మాధవిలను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ సభకు తరలిరావాలి

పిట్లం: మండల కేంద్రంలో 13న నిర్వహించనున్న మంత్రి కేటీఆర్‌ బహిరంగ సభకు తరలిరావాలని బీఆర్‌ఎస్‌ నాయకుడు అన్నారం వేంకటరామిరెడ్డి కిష్టాపూర్‌ కోరారు.

బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి నియామకం

ఎల్లారెడ్డిరూరల్‌: బీఎస్పీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి బబ్లూను నియమించారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

ఫిజియోథెరపితో సత్ఫలితాలు

బాన్సువాడ రూరల్‌: శారీరక దివ్యాంగులైన చిన్నారులకు రోజూ ఫిజియోథెరపి చేస్తే సత్ఫలితాలు వస్తాయని బాన్సువాడ భవిత కేంద్రం ఫిజియోథెరపిస్టు గంగాధర్‌ అన్నారు.

ఆర్‌అండ్‌బీ స్థలం కబ్జాపై విచారణ

దోమకొండ: మండల కేంద్రంలోని ముత్యంపేట రోడ్డులో ఆర్‌అండ్‌బీ స్థలం కబ్జాకు గురైందని వచ్చిన ఫిర్యాదులపై ఆ శాఖ డీఈ శ్రీనివాస్‌, ఏఈ రవితేజ, కామారెడ్డి సర్వేయర్‌ చంద్రశేఖర్‌ కొలతలు వేసి హద్దులను నిర్ణయించారు. స్థలం కబ్జాకు గురికాలేదని డీఈ తెలిపారు.

పోరాటంతోనే వడ్డీలేని రుణాలు

కామారెడ్డి టౌన్‌: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమంతో ప్రభుత్వం దిగొచ్చి వడ్డీలేని రుణాలను మంజూరు చేసిందని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి వెంకటరమణారెడ్డి తెలిపారు. జిల్లాకు రూ.44.33 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

అదనపు గదులు మంజూరు చేయించండి

కామారెడ్డి టౌన్‌: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రభుత్వ విప్‌ గంపగోవర్ధన్‌కు వినతిపత్రం అందజేశారు.

అగ్ని ప్రమాదంపై వివరాల సేకరణ

నిజాంసాగర్‌: మండలంలోని గున్కుల్‌ గ్రామ పంచాయతీలో రెండు రోజుల కిందట జరిగిన అగ్ని ప్రమాదంలో పెంకుటిళ్లు దహనమైన ఘటనపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ విజయ్‌కుమార్‌ వివరాలు సేకరించారు.